
# పోస్టుకాని ఉత్తరం

గోవిందరాజు శ్రీనివాసమూర్తి



ఆక్షన్‌లో కొన్న టేబిల్‌ను కూలీలచేత మోయించుకొచ్చి గదిలో మూలగా పెట్టించాడు శేఖరం. కూలీలకు డబ్బులిచ్చి పంపేసి క్రితం రోజు కొన్న ఎరుపురంగు టేబిల్‌క్లాత్‌ను టేబిల్ మీద పరచి అలమారులో ఎంతకాలంగానో పడున్న ఫ్లవర్‌వాజ్‌ను అందు మీద పెట్టాడు. దూరంగా వెళ్ళి ఓ మాటు టేబిల్‌ను పరిశీలించాడు. చాలా అందంగా కనుపించింది. ఇప్పుడు గదికి నిండుతనమే వచ్చింది. నిండుతనమే గాక గది చాలా అందంగా ఉంది. కుర్చీ టేబిల్ వద్దకు జరిపాడు. సరిగ్గా తాను, అనుకున్నట్టే ఈ కుర్చీకి ఆ టేబిల్ మాచ్ అయింది. ఆ కుర్చీ కలకాలంగా తమ ఇంట్లో పడున్నది. ఎప్పటిదో ముత్తాతల కాలం నాటిది. చేతులకూ కాళ్ళకూ నగిషీ చెక్కబడి హుందాగా కనిపించే కుర్చీ అది. హైదరాబాద్ ఉద్యోగం అయినప్పుడు గది మరీ బోసిగా ఉంటుందని ఆ కుర్చీని కూడా తెచ్చుకున్నాడు శేఖరం.

ఏదన్నా రాసుకోవాలంటే చాలా కష్టంగా ఉండేది శేఖరానికి. చాప వేసుకుని కూచుని రాసుకోవడం అతడికి చాత కాలేదు. ఎలాగైనా టేబిల్ కొనాలని అతడికి మనసులో నాటుకుంది. ఒక నెల రోజుల క్రిందట. ఆ నెల ఏవో బట్టలు అవీ కుట్టించడంతో వీలు పడలేదు. ఈ మాటు ఏమైనా సరే కొనాలన్న పట్టుదలతో జీతం తీసుకున్న తక్షణం నేరుగా ఒక ఆక్షన్ షాపుకు దారి తీశాడు శేఖరం. ఒక పాతిక రూపాయల్లో కొందామనుకున్నాడు గాని అక్కడి టేబిల్స్ చూసేటప్పటికి చప్పబడిపోయాడు. ముప్పై రూపాయలు పెట్టినా మంచి టేకుచెక్క టేబిల్ దొరకలేదు. ఇలా టేబిల్స్ పరిక్ష చేసే సమయంలో షాపులో మూలగా ఒక నల్లటి టేబిల్ అతణ్ణి ఆకర్షించింది. దగ్గరకెళ్ళి పరీక్ష చేశాడు — గట్టిచెక్క, రోజ్ ఉడ్‌ది. కుడిపక్క మూడు సొరుగులూ, కాళ్ళకు నగిషీ పని — చాలా పురాతనపు టేబిల్ అది. సాధారణంగా నవాబుల ఇళ్ళలో కనిపిస్తయ్యే అటువంటిది. సరిగ్గా తన గదిలోఉన్న కుర్చీకి మాచ్ అవుతుంది. వెంటనే దాని మీద మోజుపడి పోయాడు.

షాపువాణ్ణి ధర అడిగితే ఎనభై అన్నాడు.

"పాతది కదా ?"

"అందుకే ఎనభై — కొత్తదైతే మూడొందలు."

ఎలభై రూపాయలు పెట్టి కొనడమా, మానడమా — సమస్య్య కూర్చుందతనికి. ఒక పది

సరోజ వివాహం చేసుకుందని మాత్రం వూహించుకోలేక పోతున్నాడు. ఎందుకంటే ఆ లేఖలోని ప్రేమ కథకు ఆ పర్యవసానాన్ని వూహించడం కష్టంగా ఉందతడికి. ఆమె విశాఖపట్నమ్ వెళ్ళిపోయుండాలి— సుధాకరం ఇక్కడే ఉండి ఉంటాడు— అయితే సరోజ మరొకర్ని వివాహం చేసుకుందా ?— ఏమో, పరిస్థితుల వత్తిడివల్ల అలా జరిగి ఉండవచ్చు. మళ్ళీ ఏనాడన్నా సుధాకరానికి ఉత్తరం రాసిందా ?— వివాహం అయిన పక్షంలో రాసి ఉండదు. కాని పక్షంలోనూ రాసి ఉండదు వివాహం కాని పక్షంలో తనను తృణీకరించిన సుధాకరానికి ఏ మొహం పెట్టుకుని రాస్తుంది.

# పోస్టుకాని ఉత్తరం

మరి సుధాకరం ఏ నాడన్నా ఆమెకు ఉత్తరం రాశాడా తన పరిస్థితి వివరిస్తూ— తృణీకరించాడు కాబట్టి రాసి ఉండక పోవచ్చు. లేక ఈ ఉత్తరం అతనికి అందలేదు కాబట్టి ఆమె ఎటు వెళ్ళిందో తెలియక సతమత మయ్యాడా ?— ఏవో ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి చేసినై శేఖరాన్ని.

టేబిల్ వంక చూశాడు శేఖరం. అది విప్పతంగా నవ్వుతున్నట్లు అనిపించింది.

"పిచ్చివాడా— సరోజ సుధాకరాన్ని వివాహం చేసుకుందని ఎలా అపోహ పడ్డావు. అలా జరిగిన పక్షంలో ప్రేమ కథకు మాధుర్యం ఏముంది— ఆ ఉత్తరం పోస్టు చేశాననుకుని నాలో పెట్టి మరిచి పోయింది సరోజ. ఎన్నాళ్ళకూ సుధాకరం నుంచి జవాబు రాలేదు— సుధాకరం వంచకుడు. కాని ఈ నాడు— ముప్పై ఏళ్ళ అనంతరం అతడిలో పశ్చాత్తాపం ఎగిసి ఒక అమాయిక హృదయాన్ని చేతులారా దహించివేసినట్లు బాధ పడుతున్నాడనుకో— అప్పుడతను చేస్తాడు ?— సరోజతో మళ్ళీ ఆశలు రేపుతాడు. మళ్ళీ ఉత్తరం రాస్తాడు....."

నిజంగా ఈ టేబిలే తనకీకద చెప్పిందా !

అనుకోకుండా కలం చేతులోకి తీసుకున్నాడు శేఖరం.

"ప్రియమైన సరోజకు".— ఈ వాక్యం రాయగానే అతని దేహం కంపించి పోయింది — వణుకుతున్న కలం సాగిపోయింది.

"నీ ఉత్తరానికి ముప్పై ఏళ్ళ అనంతర జవాబు రాస్తున్నందుకు ఆశ్చర్యం వేస్తున్నది కదూ ? నన్ను మృగం కన్నా హీనంగా జమకట్టి ఉంటావు. నిజంగా మృగాన్నే ఇన్నాళ్ళూ. కాని ఇవాళ మానవుడిగా నా హృదయాన్ని నీకు విప్పి చెబుతున్నాను.

ప్రతి మనిషిలోనూ ఏవో లోపాలు ఉంటై. అవి లేని మానవుడు దైవ సమానుడు. తనతో సమానంగా మానవుణ్ణి చూపలేక అతడిలో ఈ మృగ లక్షణాలను ప్రవేశ పెట్టాడు దేముడు ! నాలో మరికొంత ఎక్కువగా పెట్టాడేమో.

అప్పుడు నాలో పని చేస్తున్న మృగ లక్షణమే నీ ఉత్తరానికి జవాబు రాయక పోవడానికి కారణం. అందని దానిని ఆశించడం మానవ లక్షణం. అదే విధంగా అందిన వస్తువును కాలదన్నటం— నీవు నన్ను ప్రేమించావు— నాకు అందావు కాబట్టి కాలదన్నాను. దాని ఫలితం ఈ నాడు అనుభవిస్తున్నాను. జీవితం అంతా తరచితరచి చూచి కాటికి కాళ్ళు జాపుకున్న ఈ తరుణంలో ప్రేమ అంటే ఏమిటో తెలుసుకున్నాను. అది నీ నుంచి పొందలేని ఈ జీవితం వ్యర్థం అనిపిస్తున్నది. ఈ ముప్పై ఏళ్ళ జీవిత వివరాలూ నే నిప్పుడు రాయలేదు. రేపో మాపో రాలిపోయేవాణ్ణి. నేను రాలిపోయే ముందు నా గురించి ఒక్క రాత్రి కలగన్నానని నీవు రాస్తే నిశ్చింతగా కళ్ళు మూస్తాను. రాస్తావు గదూ— అన్నట్లు నీ భర్తకు నా నమస్కారములు చెప్పు. పిల్లలెంత మంది ?

ఇట్లు
సుధాకరం."

ఉత్తరం ముగించే సరికి ముచ్చెమటలు పోసినై శేఖరానికి. చివర తన అడ్రసుకూడా రాశాడు.

ఉత్తరాన్ని మడిచి కవర్లో పెట్టి అంటించి పైన ఆమె ఇచ్చిన అడ్రసు రాసి అప్పటికప్పుడే తన గదికి ఎదురుగా ఉన్న పోస్టు బాక్సులో పడేశాడు— కేవలం తమాషాకే చేసుంటాడు ఆ పని.

పడుకున్నాడన్న మాటే గాని నిద్ర పట్టలేదు.

"ఒక వేళ సరోజకు వివాహం అయిందేమో. అయితే ఆమె భర్తవద్ద ఉండదా ?— అప్పుడు ఈ ఉత్తరం ఏమవుతుంది ?— మరొకరి చేతిలో పడితేనో !— ఆమె అన్నో, మరెవరో నేరుగా తన

58 వ పేజీ చూడండి


## సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామొలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించ బడ్డాయి ! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి, గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చో నక్కర్లేదు. ఈ నాడు పామొలీవ్ లవండర్ టాల్క్‌తో, దానిలో కలసిన సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకో గలరు. పామొలీవ్ లవండర్‌ను వళ్ల అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

**పామొలీవ్ లవెండర్ టాల్క్‌తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి**




**ఇంకా లభ్యమయ్యేది పామొలీవ్ టాల్క్ డీలక్స్—17 పరిమళముల సమ్మిళితము**

PT.G.7.TEL.

# పోస్టుకాని ఉత్తరం

15 వ పేజీ తరువాయి

గదికి వచ్చి నానా మాటలూ అంటే—"

తన అడ్రసు ఎందుకు రాశానా అని బాధ పడ్డాడు. ఒక రకం భయం ఆవహించింది.— గబుక్కున దుప్పటి ముసుగెట్టుకుని కళ్ళు గట్టిగా మూసుకున్నాడు.

* * *

మర్రోజు ఆఫీసులో ఈ ఉత్తరం విషయం పూస గుచ్చినట్లు గోపాలంతో చెప్పాడు.

అతడు ముందు తెల్లబోయి తర్వాత బొజ్జంతా పూగిసలాడేట్లు నవ్వాడు.

"ఇంకేం, జానకిని వదలి సరోజ వెంటపడు." అన్నాడు. ఇద్దరూ కలిసి నవ్వుకున్నారు.

క్రమేపి ఆ ఉత్తరం సంగతి మరచిపోయాడు శేఖరం. పేకాటలో రోజులు దొర్లి పోయినయ్.

* * *

పదిహేను రోజుల తర్వాత ఒక రోజు ఆఫీసు నుండి రూమ్‌కు వచ్చేసరికి తనకు రెండు ఉత్తరాలు వచ్చి ఉన్నాయ్. ఒకటి కార్డు, తండ్రి రాశాడు— 'పెళ్ళి ఎప్పుడు చేసుకుంటున్నావు' అంటూ. రెండది కవరు. పై దస్తూరి అనేరిగినదిగా లేదు. ఆత్రతతో కవరు చించాడు. నీలం కాగితం మీద ఉత్తరం రాసి ఉంది.

"ప్రియమైన సుధాకరానికి,

నీ ఉత్తరం చదువుతున్నంత సేపూ నిజంగా నువ్వేనా అనిపించింది. ముప్ఫై ఏళ్ల తర్వాత నన్ను నీకు గుర్తుకు వచ్చినందుకు సంతోషం. నీ ఉత్తరం నాలో ఏ తుఫాను రేపిందో కాగితాల మీద రాయలేను. ఇన్నాళ్ళూ ఒక రకం జీవితం అలవాటు చేసుకున్నాను. ఉదయించి అస్తమించే సూర్యుణ్ణి చూస్తుంటే పొద్దుపోయేది. దొడ్లో కుక్క పిల్లలు పరుగెత్తుతూంటే చూసి ఆనందించే దాన్ని— నాకు మానవుల్లో నమ్మకం పోయింది. ఎవర్నీ నమ్మలేను. ఇటువంటి పరిస్థితిలో నీ ఉత్తరం వచ్చి నాలో స్తబ్దంగా ఉన్న ఏవో కోర్కెల్ని ఒక్కమారు కదిలించింది. కాని తమాయించుకో గలిగాను. నా భర్త గురించి రాశావు కదూ ! నేను మరొకర్ని వివాహం ఆడేంత నీచానికి దిగలేదు— నాతోబాటు మరొక హృదయానికి బాధను పంచలేక— నీ గురించి కలిగిన ముప్ఫై ఏళ్ళయింది— ఇప్పుడు కొత్తగా ఆ పని చేయలేను, క్షమించు.

ఈ ఉత్తరానికి జవాబు రాయవద్దని నాదీ మరీ ప్రార్థన.

ఇట్లు
నీది కాని నీ సరోజ"

శేఖరం మనస్సు ఉద్వేగంతో ఉరకలు వేసింది. నరాలు పట్టుతప్పి ఒళ్ళంతా కంపించి పోయింది. ఇది కలా, నిజమా ?— చేయి గిల్లుకున్నాడు. గబుక్కున గోపాలం గుర్తుకొచ్చాడు. ఒక వేళ అతని పని కాదు గద !—

కవరు మీద చూస్తే విశాఖపట్నం ముద్ర ఉన్నది—

వణుకుతూన్న చేతుల్తో మళ్ళీ ఆ ఉత్తరాన్ని ఒకమారు చదివి జాగ్రత్తగ మడిచి టేబుల్ మీద పెట్టి కుర్చీలో కూలబడ్డాడు.

ఇంత కన్న చిత్రమైన సంఘటన అతడి జీవితంలో ఊహించుకోలేదు. ఏదో గొప్ప నవల లోని నాయకుడిలా ఫీలయ్యాడు ఒక్క క్షణం. అదే క్షణంలో ఏవో దయ్యాల కథలు గుర్తుకొచ్చినై అతడికి.

'నిజంగా ఆమె వివాహం చేసుకోలేదా. అలా అయిన పక్షంలో ప్రేమను నిర్వచించేందుకు సరోజలాంటి స్త్రీ ఒక్కరు చాలేమో !'

ఆ టేబిల్ కేసి మరొక్కమారు చూశాడు.

పాలకన్న తెల్లగా, గాలి కన్న మృదువుగా మబ్బు కన్న నిర్మలంగా, ఉన్న సరోజ— సరీగా ముప్ఫై ఏళ్ళ క్రితం— ఒక వెన్నెల రాత్రి సంపెంగలూ, సన్నజాజులూ గుబాళిస్తూ చల్లటి గాలి దేహాన్ని సుతారంగా పెనవేస్తూంటే తన ప్రియుడికి ప్రేమలేఖ రాసే దృశ్యం అతడి కళ్ళ ముందు సజీవంగా కనుపించింది. వెంటనే ఆమె ముఖంలో ఏవో

---

తల్లినీ, తండ్రినీ చంపాడన్న నేరాన్ని ఒక పెద్దమనిషి మీద ఆరోపించటం జరిగింది. వకీలు ఇట్లా:

ముద్దాయి : చూడండి ! ఏలా గయినా మీరే రక్షించాలి ! నన్ను క్షమించమని, కోర్టువారిని కోరండి !

వకీలు : ఎలా క్షమించమని కోరాలో తెలియటం లేదు.

ముద్దాయి : తల్లీ, తండ్రీ లేని వాడనని క్షమించమనండి.

మాధవరావ్ (మద్రాసు)

---

విషాద ఛాయలు కనుపించి అశ్రుధార గట్టు తెంచుకున్న నదిలా అగుపించిందతడికి—

ముప్ఫై యేళ్ళు కాలగర్భంలో కలిసి పోయినా కూడ ఆమెను అదే రూపంలో వూహించుకో గలడు గాని మరో విధంగా వూహించుకోలేక పోతున్నాడు. ఎంత ప్రయత్నించినా సరోజకు వార్ధక్యం అంటు గట్టలేదు— నిత్య యవ్వని ఆమె !

మరో ఉత్తరం ఆమెకు రాస్తే— జవాబు రాయ వద్దంది— ఎందుకో మరి— తను బయలు దేరి వస్తున్నానని రాస్తేనో— దానికి జవాబు ఏమని రాస్తుంది ?—

యాంత్రికంగా కలం చేతుల్లోకి తీసుకున్నాడు శేఖరం.

"నేను వారం రోజుల్లో బయలుదేరి వస్తున్నానని— వెంటనే జవాబు రాయమంటూ." రాసేసి వెంటనే పోస్టు చేసేశాడు— ఇదీ తమాషాకే చేసుంటాడేమో— తమాషాకన్నా ఆమె నుంచి మరొక ఉత్తరం రావాలనే కోర్కె ఎక్కువగా ఉండటం చేతనేమో— ఏదీ చెప్పలేడతను.

మర్రోజు గోపాలంతో జరిగిన సంగతంతా చెప్పేశాడు.

అతడు ముందు వెర్రి మొహం వేసి తర్వాత గది పూగిసలాడేట్లు నవ్వాడు— "ఇంకేం పోకంతో వద్దాన్— కొంపతీసి ఆ వూరు వెళ్ళేవ్— పట్టుకుని వదల్దు— పైగా ముసల్ది" ఈ ప్రేమ కథను తేలికగా కొట్టిపారేశాడతను.

శేఖరం కూడ సన్నగా నవ్వాడు.

* * *

మునుపటిలా గాక తాను రాసిన ఉత్తరానికి ప్రతిరోజూ జవాబు కోసం ఎదురు చూడటం మొదలెట్టాడు. కాని పదిహేను రోజులయినా జవాబు రాలేదు.

ఈ పదిహేను రోజుల్లోనూ తండ్రివద్ద నుంచి రెండు కార్డులు వచ్చినయ్ "త్వరగా బయలు దేరి రమ్మంటూ !"

జానకిని చూడాలన్న కోర్కె ఏ రోజు కారోజు ఎక్కువవ అవుతూనే ఉన్నది. ఆ నాడే పెట్టిన సెలవు దరఖాస్తు మంజూరు అవనూ అయింది—

ఇంటికి బయలుదేరే రోజున గోపాలం కూడా స్టేషనుకి వచ్చాడు.

"తొరగా పెళ్ళిచేసుకునిరా—" అంటూ దీవించాడు పైగా "శ్రీకాకుళం మాట మర్చిపోయి విశాఖపట్నంలో దిగేవ్" విసుక్కున్నాడు శేఖరం. 'పిచ్చివాడా' అంటూ— "సరోజ ముసల్ది."

మర్రోజు పన్నెండు గంటలకు విశాఖపట్నం స్టేషను అతి అందంగా కనుపించింది శేఖరానికి.

ఇదే స్టేషను ప్లాటుఫారం మీద ఒకప్పుడు మెల్లగా అడుగులు వేసుకుంటూ వయ్యారంగా నడిచి వెళ్ళిన సరోజ మళ్ళీ ఈ స్టేషన్ మొహం చూసి ఉండక పోవచ్చు స్టేషనూ, పరిసరాలూ సరోజనే గుర్తుకు తెస్తున్నయ్.

మరో అయిదు నిముషాల్లో ట్రైను కదులుతుందనగా బెడ్డింగు సూట్కేసు గబుక్కున దిగి పోయాడు ఆ స్టేషనులో— ట్రైను కదిలి పోయింది.

ఇప్పుడేం చేయాలి ?— ఎందుకు దిగాడు తను ? ఓ పావు గంట ప్లాట్‌ఫారము మీదే నిల బడి పోయాడు. తర్వాత.

బెడ్డింగ్ క్లోక్ రూములో వేసి, హోటల్లో భోజనం చేసి రిక్షాలో బయలు దేరాడు.

సరోజ ఇల్లు కనుక్కోడం అంత కష్టం కాలేదు. పెద్ద బంగళా— చుట్టూ దొడ్డి— పూల మొక్కలు— గర్వంగా చూస్తూన్న పోర్టికో— ముందు పెద్ద గేటు.

రోడ్డుమీద నిలబడి ఇంటికేసే చూస్తున్నాడు శేఖరం. ఏ నిముషాన్నన్నా సరోజ పోర్టికోలోకో, పోర్టికోపైకో రాకపోతుందా అని అతడి అభిప్రాయం అయుండచ్చు— ఆమెను చూడా లన్న కోర్కె ఉరకలు వేస్తున్నది.

రెండు—మూడు— నాలుగు గంటలు దొర్లి పోతున్నయ్—కాని ఆమె జాడ కనుపించలేదు.

అప్పటికి అతడు ధైర్యం కూడకట్టుకుని గేటు కేసి నడిచాడు.

గేటు అవతల పూల మొక్కలకు నీళ్ళు పోస్తున్న నౌకర్ని కేకేశాడు.

'సరోజమ్మగారి ఇల్లు ఇదేనా ?'—చాల కష్టం

